# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 242 | వరంగల్ | బుధవారం, 24 జూన్ 2026 | పేజీలు : 02




## నాణ్యమైన విద్య అందించాలి

- సోషల్ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే


2 లో




# నాణ్యమైన విత్తనం అధిక దిగుబడికి పునాది

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి:** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. మంగళవారం నర్మెట్ట రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించి, విత్తన మేళాలో గల ఉత్పత్తులను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. విత్తన మేళాల్లో సన్న వడ్లు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డిఏపి వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే మహిళా రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, నిర్వహణ, విక్రయాల తీరును పర్యవేక్షించి, కేంద్రం మరింత సమర్థవంతంగా పనిచేసేలా పలు సూచనలు చేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, సర్పంచ్ శ్రీధర్ గౌడ్, ఎంపీడీవో, ఏడీఏ, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






పాలకుర్తి వాణి | 2
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | బుధవారం, 24 జూన్ 2026

# నాగన్నను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగారి నాగన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా నాగన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, చికిత్సకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, ధైర్యంగా ఉండాలని నాగన్న కి సూచించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుంటారని, వారి సంక్షేమం పట్ల తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని యశస్విని రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్, చెన్నూరు సర్పంచ్ కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, చిలువేరి కృష్ణమూర్తి, పోగు శ్రీనివాస్, జలగం కుమార్, నాయకులు ఆకుల నాగరాజు, ఎండి. యాకూబ్, గాదపాక భాస్కర్, పన్నీర్ వెంకన్న, అనుముల అంజి రావు పాల్గొన్నారు.



# చెట్టుపై పిడుగు

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం, వాల్మీడీ గ్రామస్తుడు కోల రాములు ఇంటి ఆవరణలో పిడుగు పడటంతో ఆవరణలోని కొబ్బరి చెట్టు పూర్తిగా దగ్ధమైంది. అదృష్టవశాత్తూ ఇంట్లో ఉన్నవారికి పెను ప్రమాదం తప్పింది. చుట్టుపక్కల నివసించే వారి ఇండ్లలో సుమారు పది ఫ్యాన్లు, ఫ్రిజ్జులు, టీవీలు, భారీగా విద్యుత్ పరికరాల నష్టం జరిగింది. నివాస ప్రాంతంలో, ఇంటి ఆవరణలో భారీ వృక్షాలు ఉండటం వలన అకస్మాత్తుగా పిడుగులు సంభవిస్తాయని పలువురు పేర్కొన్నారు.





# సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఎమ్మెల్యే తనిఖీ

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, తరగతి గదులు, వసతి గృహాలు, భోజనశాల, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటించారు. నాణ్యమైన విద్య, పోషకాహారం మరియు మెరుగైన వసతి సౌకర్యాలను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# ఎండోమెంట్ ధర్మిక సేల్ జనగామ జిల్లా కన్వీనర్ గా ఈర్ల రాజు



**పాలకుర్తి వాణి, జనగామ :** పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల తీర్మలగిరి గ్రామ ఉప సర్పంచ్ ఈర్ల రాజు భారతీయ జనతా పార్టీలో చేరిన అనతి కాలంలో బూత్ అధ్యక్షునిగా, శక్తి కేంద్రం ఇంచార్జి గా, మండల కార్యదర్శిగా పనిచేసి పార్టీ కార్యక్రమలలో క్రియశలకంగా పనిచేశారు. భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ ధర్మిక సేల్ కన్వినర్ గా నియమించారు. జనగామ జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్ చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. వారు మాట్లాడుతూ నాపై నమ్మకం తో బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి , ఉడుగుల రమేష్, ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, కార్యదర్శి దుంపల సంపత్, సుంకరనేని కోటేశ్వర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ ధార్మిక సెల్ బలోపేతం కోసం పనిచేస్తూ అని తెలిపారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా చిట్యాల సోమన్న




**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఈనెల 20, 21, 22 తేదీలలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎంబీసీ గ్రౌండ్లో మూడు రోజులపాటు జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలో పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిట్యాల సోమన్న రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవ ఎన్నికైనట్లు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తెలిపారు.ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ వి బి జి రాంజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు నిర్వహించారు. ఏడుగురిని అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. అలాగే నాలుగు బైకులు, మూడు సెల్ ఫోన్లు, అయిదు వేల నగదు స్వాధీనం కూడా స్వాధీనం చేసుకున్నారని సమాచారం. ఎవరైనా పేకాట ఆడితే చట్టపకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఇటీవల ఓ పేకాట వ్యవహారం పాలకుర్తిలో కలకలంరేపుతుంది.

# డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ కి నివాళులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని, పాలకుర్తి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆద్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవి కుమార్ మాట్లాడుతూ నిజమైన దేశభక్తుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన దార్శనిక నాయకుడు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్,మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షుడు పబ్బా సంతోష్,మండల సోషల్ మీడియా కన్వీనర్ బానోత్ చందు నాయక్,చేతన్ దేవసి తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341